
# గంగా సంగమం

డా. కళ్యాణీ సచ్చిదానందం

**పవిత్ర గంగానది సాగరంలో సంగమించే పుణ్యదినం.. మకర సంక్రాంతి పర్వదినం.**

"అశ్వమేధ యాగాని కి జయము! జయము! ఇక్ష్వాకుల వంశ వర్ధనులు సగర చక్రవర్తికి జయము !" అన్న జయజయధ్వానాలతో యజ్ఞభూమి ప్రతిధ్వనిస్తుంటే యాగాశ్వా ని పూజించి భూప్రదక్షిణ చేయడానికి వదిలి పెట్టాడు సగర చక్రవర్తి.



ఆయన అసమాన పరాక్రమశాలి! ఈ అశ్వమేధ యాగం నిర్విఘ్నంగా సమాప్తమైతే వేయి యాగాల ఫలితంగా ఆయనకుఇంద్ర పదవి సిద్ధిస్తుందిమరి!

అందుకే యాగాశ్వం వెంట దా రక్షణకోసం అమిత పరాక్రమవంతులైన అరవైవేలమంది పుత్రులను వెళ మని ఆదేశించాడు సగర చక్రవర్తి. శివుని అనుగ్రహంతో పుట్టిన తన కు రులకు అంతటి గౌరవం లభించినం దుకు రెండో భార్య వైదర్భి పొంగిపో మొదటి భార్య శైబ్య తన కుమారుడి ఆ పనికి నియోగించనందుకు విచారపం ది. ఆ మాటే భర్తతో అన్నది.

"ప్రభూ! నా పుత్రుడు అసమం జుని మాత్రం మీరు యాగాశ్వ రక్షణకు ని యోగించలేదు. అందుకు అతను అర్హుడు డని మీ ఉద్దేశ్యమా?"

"లేదు దేవీ లేదు. నీవు పొరబ తున్నావు. అసమంజుని బల పరాక్రమాలపై వ కు అపార విశ్వాసం వున్నది. అందుకే యాగదీ క్షలో మేముండగా పరిపాలనా బాధ్యత అతనిపై మోపా ం. యాగాశ్వం వెంట అతన్ని పంపకపోవడానికి కార ం అదే సుమా!" అంటూ మృదువుగా ఆమెను సమా నపరిచాడు సగర చక్రవర్తి!

★★★

"నారాయణ! నారాయణ!"

"దయచేయండి దేవర్షీ! త్రిలో సంచారులు. ఎక్కడి నుండి రాక?" ఆసనం చూ తూ ప్రశ్నించాడు దేవేంద్రుడు.

"భూలోకం నుండే వస్తున్నాను వేంద్రా! ఆహా! ఆ సగర చక్రవర్తి ధర్మపాలనం భువి దేవ లోకాన్ని మరిపిస్తున్నది. ఎక్కడ చూ నా శాంతి సౌభాగ్యాలు విలసిల్లుతున్నాయి. అ రుల బెడద, అరాచకత్వం తలెత్తలేదు ఇంకా!"

"అవును దేవర్షీ! సగర చక్రవర్తి ధర్మపాలనలో మాకూ ఎంతో సక్ర మంగా యజ్ఞ, యాగాల ద్వారా హవిస్సులు అందుతున్నాయి. ఏ రాక్షస బెడద లేకుండా ప్రశాంతంగా గడుస్తున్నది కాలం!"

"నారాయణ! నారాయణ! అలా అనుకుంటూ నిశ్చింతగా ఆనందంగా గడిపేస్తున్నావన్న మాట రాబోతున్న విపత్తు గురించి ఏమాత్రం పట్టించుకోకుండా!"


"విపత్తా? మాకా? ఎవరి నుండి మహర్షీ?" ఆందోళనగా ప్రశ్నించాడు దేవేంద్రుడు.

"మరెవరినుండో కాదు మహేంద్రా! సాక్షాత్తు ఆ సగర చక్రవర్తినుండే నీకు విపత్తు రానున్నది. ఆయన ఇప్పుడు చేస్తున్న అశ్వమేధ యాగం పూర్తయితే నీ ఇంద్రపదవి అతనికి ధారపోయవలసి వుంటుంది. ఆలోచించి చూడు. నీకే అర్థమౌతుంది! అందుకే యాగాశ్వ రక్షణకు అరవైవేల మంది పుత్రులను వెంట పంపాడు ఆ సగర చక్రవర్తి!" తాపీగా విషయం వివరించాడు నారద మహర్షి.

"ఔరా! ఆ సగర చక్రవర్తి కన్ను నా పదవిమీద పడిందా? ఎంతటి సాహసం? మహర్షీ! సమయానికి వచ్చి నన్ను జాగరూకుడిని చేసినందుకు కృతజ్ఞుడిని. ఇప్పుడే వెళ్లి ఆ యాగాన్ని పరిసమాప్తం కాకుండా చూస్తాను. నార సెలవిప్పించండి" అంటూ నమస్కరించి అదృశ్యమైనాడు దేవేంద్రుడు.

"నారాయణ! నారాయణ! ఈ నారదుడు ఏం చేసినా లోక కళ్యాణం కోరే చేస్తాడు. వెళ్లిరా దేవేంద్రా!" అనుకున్నాడు నారదుడు తృప్తిగా అక్కడనుండి కదులుతూ!

★★★



"సోదరులారా! ఈ భువి మూడు దిక్కులా మనం విజయపతాక ఎగురవేసాము. ఇక ఈ తూర్పు దిక్కున రాజలోకాలను జయించి తిరిగి వెళ్లితే తండ్రిగారి ఆశయం సిద్ధిస్తుంది. మనం ఎంతో అప్రమత్తతతో మెలగాలి!" అరవైవేలమందిలో జేష్ఠుడు తమ్ముల ఉద్దేశించి అన్నాడు.

"అలాగే సోదరా! అయినా మన

అశ్వాన్ని బంధించి మన ముందు యుద్ధంలో నిలబడే ధైర్యం ఇటువైపు ఎవరికుందని? అందరూ మన పాదాక్రాంతులై తండ్రిగారి సార్వభౌమత్వానికి తల ఒగ్గవలసిన వారే!'' అహంకారం తొంగిచూస్తోంది వారి పలుకుల్లో.

తూర్పు దిక్కుగా సాగర తీరం వెంబడి యాగాశ్వం వెంట సాగిపోతున్న వారి మాటల్ని అదృశ్యంగా వెంబడిస్తున్న ఇంద్రుడు విని కోపావేశంతో మండిపడ్డాడు.

''ఈ సగర పుత్రుల అహంకారాన్ని అణచివేస్తాను. ఇప్పుడే ఈ క్షణానే!'' అనుకున్నాడు.

ఇంద్రుని మాయతో మూర్ఛిల్లిన సగర పుత్రులు తేరుకుని లేచేసరికి యాగాశ్వం కానరాలేదు.

''ఏమిటీ మాయ? ఏమైంది వనకు? మనముందరే నడుస్తుండిన యాగాశ్వం ఏమైంది?''

అందరూ సంభ్రమాశ్చర్యాలతో యాగాశ్వం కోసం వెదకడం ఆరంభించారు.

''సోదరులారా! అదుగో! సముద్ర తీరాన అల్లంత దూరంలో ఏదో ఆశ్రమం కానవస్తున్నది. పదండి. వెళ్లి చూద్దాం. అక్కడేమైనా వుందేమో యాగాశ్వం.''

అందరూ ఆత్రుతగా ఆశ్రమం వైపు సాగారు వడివడిగా.

అది మహా తపశ్శాలి అయిన కపిల మహర్షి ఆశ్రమం. నిర్జనమైన ఆ ప్రదేశంలో నిశ్చల తపోదీక్షలో వున్న ఆ మహర్షి ఆశ్రమంలో ప్రవేశిస్తూనే వారి ముఖాలు ఆనందంతో విప్పారాయి. ధ్యానముద్రలో వున్న మహర్షి వెనుకగా కట్టివేయబడి వుంది యాగాశ్వం.

''ఎవరో మాయావి! మన అశ్వాన్ని అపహరించుకు వచ్చాడు మనల్ని మాయలో ముంచి! ఇతనికి తగిన గుణపాఠం నేర్పాలి'' ఆవేశంతో యుక్తాయుక్త పరిజ్ఞానం నశించింది సగర పుత్రులలో.

''ఓ మాయావీ! లే! మర్యాదగా మా అశ్వాన్ని మాకు వప్పగించి క్షమాపణ కోరుకో! నీకే మేలౌతుంది!'' వికటంగా గర్జిస్తూ అతడిని సమీపించారందరూ!

ఆ అరుపులకు నిశ్చలంగా వున్న మహర్షిలో చలనం వచ్చింది. మూసివున్న కనులు విడివడ్డాయి. తపోభంగం కావించిన ఆ దురాత్ములవైపు తీక్షణంగా చూస్తూ అగ్ని జ్వాలలు కురిపించాయి. ఆ జ్వాలలముందు నిలబడడం సగర పుత్రుల సాధ్యమా! వారి అహంకారపూరిత దేహాలు దగ్ధమై భస్మరాశులుగా మారిపోయాయి. వారి వెంట వచ్చిన ఇతర సైనికులు ఆ దృశ్యం చూసి నోట మాట రాక భయంతో వెనుదిరిగారు ఆ దుర్వార్త ప్రభువుకు విన్నవించుకోవడానికి!

★★★

''ఏమిటి! అరవైవేలమంది రాకుమారులూ దగ్ధమైపోయారా? యాగాశ్వం బంధింపబడిందా? ఎంతటి అనర్థం జరిగింది. పదండి! వెంటనే వెళ్లి సంగతేమిటో తెలుసుకోవాలి!'' అందరూ వారిస్తున్నా వినకుండా యజ్ఞ దీక్ష విరమించి హుటాహుటిన కపిల మహర్షి ఆశ్రమం చేరుకున్నాడు సగర చక్రవర్తి. అక్కడ పడివున్న భస్మరాశులను చూడగానే పుత్ర శోకంతో ఆయన హృదయం తల్లడిల్లిపోయింది.

''మహర్షీ శాంతించండి. నామీద కరుణతో నా పుత్రులను సజీవులను చేయండి. దయ చూపండి మహర్షీ!''

కపిల మహర్షి పాదాలముందు మోకరిల్లి వినమ్రంగా వేడుకున్నాడు సగర చక్రవర్తి.

''నీ కుమారులు వారి అవినయానికి తగిన ఫలం అనుభవించారు సార్వభౌమా! వారిని పునరుజ్జీవింపజేయడం సాధ్యం కాదు. ఊరడిల్లండి'' సాదరంగా ఆయనను లేవనెత్తుతూ అన్నారు కపిల మహర్షి.

''మహానుభావా! నా యాగం విఘ్నమైన విచారంకన్నా ఇలా నా పుత్రులు శాపదగ్ధులు కావడం నన్నెంతో క్రుంగదీస్తున్నది. నా మనస్సు శోకంతో, అశాంతితో వివశమౌతున్నది. మచ్చలేని మా ఇక్ష్వాకుల వంశానికి ఇదో మాయని మచ్చగా నిలిచిపోతుంది. నాపై దయచూపి వారి అవినయానికి ప్రాయశ్చిత్తం ఏమిటో తెలియజేయండి. కరుణాంతరంగులు మీరు. నాపై కరుణ చూపండి!''

దీనంగా అడుగుతున్న సగర చక్రవర్తి వైపు సూటిగా చూస్తూ గంభీరంగా సెలవిచ్చారు కపిల మహర్షి.

''అయితే వినండి సార్వభౌమా! నా పవిత్ర ఆశ్రమ ప్రాంతాన్ని అపవిత్రం చేస్తూ భస్మరాశులుగా పడివున్న నీ పుత్రులు పాపవిముక్తులై సద్గతి పొందడానికి ఒకే ఒక్క మార్గం వున్నది. అది దేవ నదియైన గంగ ఈ భువికి దిగివచ్చి ఈ భస్మరాశుల మీదుగా ప్రవహించాలి. అప్పుడే వారికి శాపవిముక్తి. ఇక వెళ్లు. ఆకాశగంగను భువికి తేవడానికి ప్రయత్నించు!''

''ధన్యుడిని మహర్షీ! మీ ఆదేశానుసారం గంగను భువికి తెస్తాను. నా కుమారులకు శాపముక్తి కలిగిస్తాను'' అంటూ నమస్కరించి రాజధానికి తిరిగి వచ్చాడు సగర చక్రవర్తి.

★★★

సప్తాశ్వరథమారూఢం! ప్రచండం కశ్యపాత్మజం! శ్వేత పద్మధరం దేవం! తం! సూర్యం ప్రణమామ్యహం!''

తమ వంశకర్త సూర్య భగవానుడికి నమస్కరించి తరువాత పితృదేవుల, పితామహుల మూర్తులకు వినమ్రంగా నమస్కరించాడు భగీరథుడు. వారు తనవైపే దీనంగా చూస్తున్నట్లు తోచడంతో మనస్సు విచారంతో నిండిపోయింది.

'తన తండ్రి అంశుమంతుడు, తాత అసమంజుడు, వారి తండ్రి సగర చక్రవర్తి ముగ్గురూ తమ ఆశయం సిద్ధించకుండానే కాలం తీరి వెళ్లిపోయారు. వరసగా మూడు తరాలవారు ఎంత పట్టుదలతో పూజించినా, తపస్సు కావించినా ఆ సురగంగ మాత్రం కరుణించలేదు. తమ వంశానికి మాయని మచ్చగా శాపదగ్ధులైన తన పూర్వీకుల భస్మరాశులు తమ చేతగానితనాన్ని ఎత్తి చూపుతున్నట్లు అలాగే పడి వున్నాయి ఆ ముని ఆశ్రమంలో. వారిని వుద్ధరించే ప్రయత్నం చేయాల్సిన బాధ్యత ఇప్పుడు తనపై వున్నది. మూడుతరాలవారు సాధించని కార్యం తనెలాగైనా సఫలం అయ్యేలా చూడాలి. అవును. గంగను ఎలాగైనా భువికి తీసుకురావాలి.''

మనస్సులో దృఢ నిశ్చయం చేసుకుని లేచాడు భగీరథుడు

రాజ్యపాలనా భారాన్ని మంత్రులకు అప్పగించి హిమవత్పర్వతాల వైపు సాగిపోయాడు ఘోర తపస్సుతో గంగను మెప్పించడానికి!

★★★

''సశంఖ చక్రం! స కిరీట కుండలం!
సపీత వస్త్రం! సరసీరుహేక్షణం!
సాహార వక్షస్థల కౌస్తుభ శ్రియం!
నమామి విష్ణుం! శిరసా చతుర్భుజం!''

దేవలోకంలో గంగాదేవి భవనం శ్రీహరి కీర్తనంతో నినదిస్తూ దేదీప్యమానంగా వెలుగొందుతున్నది.


మహావిష్ణువు పాదం నుండి పుట్టిన గంగ విష్ణుపది, మందాకిని అని పిలువబడుతూ దేవతల చేత పూజింపబడుతూ, తన జలాలతో స్వర్గలోకాన్ని పావనం చేస్తున్నది. ఆమె రస రూపిణి! సౌందర్యాధి దేవత. నిరంతరం విష్ణు సంకీర్తనంలో నిమగ్నమై వుండే ఆమె కర్ణపుటాలను సోకిందొక నాదం స్పష్టాస్పష్టంగా!

'సురగంగా! నన్ను కరుణించు! ప్రసన్నమవు దేవీ! గంగామాతా! ఈ భగీరథుడిని కరుణించు!'

ఆ ఆర్తనాదం వింటూ అసహనంగా లేచింది గంగ.

''ఏమిటీ ఇక్ష్వాకుల మొండి పట్టుదల? ఒకరి తర్వాత ఒకరుగా తనను భువికేతెంచమని ప్రార్థిస్తూ జీవితాలు బలి చేసుకుంటున్నారు! ఇప్పుడీ భగీరథుడు ఘోర తపోజ్వాల తనను అతని కోరిక తీర్చడానికి వివశం చేసేలా వుంది. ఇప్పుడేం చేయాలి? ఆ మహావిష్ణువునే తరుణోపాయం సూచించమని ప్రార్థిస్తాను!'' అనుకుంటూ మహావిష్ణువును మనస్సులో ధ్యానించింది గంగ!

''గంగా! వ్యాకులపడకు. నీవు దివి నుండి భువికి తరలాల్సిన సమయం త్వరలో రానున్నది. లక్ష్మీ, సరస్వతులతో



నీకు వచ్చిన వివాదం గుర్చి మరచిపోయావా? అంటూ మహావిష్ణువు ప్రబోధించడంతో ఆనాటి సంఘటన గుర్తుకు వచ్చి దీర్ఘంగా నిట్టూర్చింది గంగ.

విష్ణుపాదం నుండి పుట్టిన తను స్వాతిశయంతో లక్ష్మీ, సరస్వతులను కించపరచడం, వాళ్ళు కోపించి తనను భువికి తరలివెళ్ళమని ఆదేశించడం, తను కూడా ఆవేశంతో వాళ్లను భూలోకంలో జన్మించమని శపించడం గుర్తుకు వచ్చాయి.

''అవును! మాయామోహితులమై ముగ్గురం శాపాలు ఇచ్చుకున్నాము. అయితే ఆ శాపాలు భూలోకవాసులకు వరాలౌతాయని మహావిష్ణువు తమ ముగ్గురిని అనునయించారు. తనతోపాటు సరస్వతిని నదీ రూపంలోను, లక్ష్మిని తులసీ వృక్ష రూపంలో భూలోకవాసుల పాపాలను పరిహరిస్తూ వుండమని ఆనతిచ్చాడు. అయితే ఇప్పుడా శాప ఫలం అనుభవించే సమయం ఆసన్నమైందన్న మాటేనా!

''నారాయణ! నారాయణ! ఏమిటి గంగాదేవీ! ఏదో దీర్ఘాలోచనలో నిమగ్నమై వున్నావు? నిర్మలానందంతో వెలుగుతుండే నీ ముఖారవిందం చిన్నబోయిందెందుకని?'' అప్పుడే వచ్చిన నారద మహర్షి ఆదరపూర్వకమైన పలుకులకు తేరుకుని ''రండి మహర్షీ! సమయానికి వచ్చారు!'' అంటూ ఆహ్వానించింది గంగ.

''ఏమిటి గంగా! నీ చింతకు కారణం ఆ భగీరథుని తపస్సేకదూ?'' కూర్చుంటూ అడిగాడు నారదుడు.

''అవును మహర్షీ! అతని తపస్సు అంతకంతకు తీవ్రమౌతున్నది. ఆ తపోభంగం చేయడానికి ఇంద్రుడు చేసిన ప్రయత్నాలు కూడా ఫలించలేదుట!''

''అవును మరి! భగీరథుడు నిన్ను ప్రసన్నం చేసుకోవాలన్న కృతనిశ్చయంతో సాగిస్తున్నాడు ఆ ఘోర తపస్సు. నీ మనస్సు ఇంకా మెత్తబడలేదా దేవీ! ఇంకెంతకాలం పరీక్షిస్తావతడిని?'' కుతూహలంతో ప్రశ్నించాడు నారదుడు.

''అతని తపోజ్వాల నన్ను వివశురాలిని చేస్తోంది మహర్షీ! అందుకే అతని కోర్కె తీర్చడానికే నిశ్చయించుకున్నాను. కానీ...'' మధ్యలో ఆగిపోయిన గంగ అంతరంగం గ్రహించిన నారదుడు చిన్నగా నవ్వాడు.

''కానీ ఈ స్వర్గాన్ని విడిచి వెళ్లాలనిపించడంలేదు గదూ! నిజమే! ఆనందధామమైన సురలోకం ఎక్కడ! జరామరణాలతో పాపభూయిష్టమైన మర్త్యలోకమెక్కడ! అదీగాక సురనదివైన నీవు ప్రచండ వేగంతో దిగితే నీ వేగానికి భూమి తట్టుకోగలదా అసలు?''

నారదుని మాటలతో ప్రసన్నమైంది గంగ వదనం.

''ఇందులో అంతగా ఆలోచించడానికేముంది గంగాదేవీ! నీవు భువికి తరలడం అనివార్యమైప్పుడు ముందుగా నీ ప్రవాహ వేగాన్ని అరికట్టగల సమర్థుడిని, స్వర్గ, మర్త్యాలకన్నా మిన్న అయిన తావును నీవే ఎన్నుకుని భగీరథుడికి తెలియజేయి. సమస్య పరిష్కారమౌతుంది. లోక కళ్యాణం సిద్ధిస్తుంది. మరి ఇక నాకు సెలవా! నారాయణ! నారాయణ!'' అంటూ కర్తవ్యం ఉపదేశించి వెళ్లాడు నారద మహర్షి.

స్వాతిశయం అధికమైన గంగాదేవి ఆలోచనలో పడింది.

'విష్ణు పాదం నుండి పుట్టి స్వర్గలోక వాహినిగా విరాజిల్లుతూ దేవతల చేత పూజింపబడుతున్న తన శక్తికి ధీటైన వారూ, తన పతన వేగాన్ని నిగ్రహించగల సమర్థులూ ఎవరు? ఆమె మనోఫలకంలో మెరిసింది మూర్తి ఎంతో సమయం ధ్యానముద్రలో గడిపాక! గంగలో ఒక్కసారిగా ఉత్సాహం పురకలు వేసింది.

★★★

''భగీరథా! లే! నీ తపోదీక్షకు ప్రసన్నురాలినైనాను. నీ కోరికేమిటో తెలుపు. నెరవేరుస్తాను.''

అమృతోపమానమైన పలుకులు వినరావడంతో సంభ్రమంగా లేచి తన ముందు ప్రత్యక్షమైన గంగాదేవిని ఆనందంతో తడబడుతున్న కంఠంతో ప్రస్తుతించాడు భగీరథుడు.

''ఓ విష్ణుపది! స్వర్గవాహిని! నీ పవిత్ర జలాలతో అమరులను పునీతం చేస్తున్న గంగామాతా! నా ప్రార్థన మన్నించి నాకు దర్శనమిచ్చావు. నీకివే నా శతకోటి ప్రణామాలు. నా తండ్రి, తాతలు నీ దర్శన భాగ్యానికి నోచుకోలేదు. ఆ అదృష్టం నాకు ప్రసాదించినందుకు ధన్యుడిని. మాతా! నా కోరిక ఒక్కటే! కపిల ముని ఆశ్రమంలో భస్మరాశులుగా పడివున్న నా పూర్వీకులకు సద్గతి ప్రసాదించు. నీ పుణ్య జలాలతో వారిని శాప విముక్తులను చేయి దేవి!'' అంటూ చేతులు జోడించి ప్రార్థించాడు.

''భగీరథా! ఆశయ సాధన కోసం నీవు చేసిన కఠోర తపస్సు నీ సౌశీల్యం నాకెంతో ఆనందాన్నిచ్చాయి. తప్పక నీ కోరిక తీరుస్తాను. అయితే దివి నుండి దిగి రావడంలో అత్యంత వేగంతో ఆకాశం నుండి పతనమయ్యే నా ప్రచండ వేగాన్ని భూమి భరించలేదు. అందుచేత నా వేగాన్ని అరికట్టగల సామర్థ్యం వున్న పరమేశ్వరుడిని ప్రార్థించు. ఆయన అంగీకారం లభిస్తే నేను తప్పక నీ కోరిక నెరవేర్చగలుగుతాను'' అంటూ అంతర్ధానం చెందింది గంగ!

''ఓ పరమేశ్వరా! భోళాశంకరా! భక్తవత్సలా! కాలకూట విషాన్ని గరళాన బంధించిన నీలకంఠా! పాహిమాం! పాహిమాం!''

నిర్మల హృదయంతో భగీరథుడు చేసిన ప్రార్థనకు సంతుష్టుడై సత్వరమే దర్శనమిచ్చాడు పరమేశ్వరుడు.

''భగీరథా! నీ మనోభీష్టం అవగతమైంది మాకు. గంగను రమ్మని ఆహ్వానించు. నా జటా జూటంలో నిలిపి అరికడతాను ఆమె వేగాన్ని'' అంటూ విశ్వరూపం దాల్చి నిలిచిన మహదేవునికి నమస్కరించి గంగను ఆకాశం నుండి దిగి రమ్మని ప్రార్థించాడు భగీరథుడు.


శివుని విశ్వరూపం చూసి సంతుష్టి చెందిన గంగ ప్రచండ వేగంతో కదిలింది ఉత్సాహంతో ఉరకలు వేస్తూ. దేవతలు ఆ అద్భుత దృశ్యాన్ని చూస్తూ ఆశ్చర్యంతో గంగను ప్రస్తుతించసాగారు. తన వేగానికి కంపిస్తున్న భూమి వైపు ఓరగా చూస్తూ దట్టమైన శివుని జటాజూటంలో ప్రవేశించింది. అందుకోసమే ఎదురుచూస్తున్న శివుడు వదులుగా విడిచిన జటలను ముడివేసి గట్టిగా బంధించి వేసాడు గంగను. ఆ బంధం సుతిమెత్తగా తోచి పులకించిపోయింది గంగ. శివుని శిరస్సుపై అలాగే వుండిపోవాలన్న కోరిక వివశం చేస్తుంటే సూక్ష్మరూపంలో ఒదిగిపోయింది జటల మధ్య!

ఆమె కోరిక గ్రహించిన పరమేశ్వరుని ముఖంలో ఆనందం చిందులాడింది.

''గంగా! ఏమిటలా సూక్ష్మరూపంలో దాగిపోయావు. భగీరథుని మాట మరిచావా? చూడు! ఆత్రుతతో ఎలా ఎదురు చూస్తున్నాడో! నా జటాజూటాన్ని వదిలి సౌమ్యంగా సాగిపో భూలోకానికి!'' అన్నాడు మృదువుగా.

''స్వామీ! విష్ణుపాదం నుండి పుట్టి స్వర్గంలో వసించే నేను ఇలా మీ జటాజూటంలో బంధింపబడి ఎనలేని శాంతిని పొందుతున్నాను. పరమ పవిత్రమైన మీ శిరస్సును చేరిన నేను మరో తావుకు వెళ్ళలేను'' అన్నది గంగ.

''నీ మనస్సు అర్థం చేసుకున్నాను గంగా. అయినా భగీరథునికి ఇచ్చిన మాట నిలబెట్టుకోకతప్పదు. అందుకే నీ సూక్ష్మరూపాన్ని నా శిరస్సుపై శాశ్వతంగా వుంచి నీ నదీ రూపాన్ని భూమిపైకి పంపుతాను. భూమిపై వెలసిన నా శివక్షేత్రాలలో ప్రవహిస్తూ కపిల ముని ఆశ్రమం చేరి సగర పుత్రులకు సద్గతి ప్రసాదించు. తర్వాత నా అంశ అయిన సాగరంలో సంగమించి సంతృప్తి చెందు. నీ పవిత్ర జలాలతో భూమి సస్యశ్యామలమవుతుంది. నీ నదీ జలాలలో స్నానంచేసి భూలోకవాసులు పాపముక్తులవుతారు. నీ జలాలతో చేసే అభిషేకం నాకత్యంత ప్రీతిపాత్రమవుతుంది. నీ నదీ తీరాన చేసే పూజలు, దానధర్మాలు మానవులకు పుణ్యాన్ని ప్రసాదిస్తాయి'' అని ఉపదేశించి శిరస్సు వంచి ఒక జటను వదులు చేసాడు పరమేశ్వరుడు. గంగ చిన్న



ధారగా మొదట హిమవత్పర్వతంపై ప ది. అక్కడే నిలిచివున్న భగీరధుని ఆనందానికి అవధు లేవు.

"ధన్యుడిని గంగామాతా! నీవు భు పై అవతరించావు నా కోరిక మన్నించి. నీకివే నా శత టి ప్రణామాలు!"

"భగీరథా! నేను ప్రధమంగా పడి ఈ తావు 'గంగోత్రి'గా ప్రసిద్ధి చెందుతుంది. నీ భూమిపై దిగిన నేను 'భాగీరధి'గా కీర్తింపబడతాను. ! నీ పూర్వీకులున్న తావుకు వెళదాం!"

"నీ దయకు కృతజ్ఞుడిని మాతా! యచేయండి. ఈ భూమిని పవిత్రం చేస్తూ తరలిరండి!"

హిమవత్పర్వతాలు దాటి పరమ ప త్రమైన శివక్షేత్రాలు 'హరిద్వార్', 'హృషీకేశ్'లలో ప్ర హిస్తూ భక్తితో పులకించిపోయింది గంగ.

"హర హర గంగే! హర హర గం" అంటూ తన జలాలలో స్నానమాచరిస్తున్న మానవాళి పునీతం చేస్తూ కాశీ క్షేత్రం చేరింది గంగ. భూతల కైల మైన ఆ క్షేత్రంలో శాంతంగా ప్రవహిస్తూ విశ్వనా డిని తన జలాలతో అభిషేకిస్తూ ధన్యమైంది.

"భగీరథా! నన్ను శిరస్సున దాల్చి ంగాధరుడైన ఆ స్వామికి అత్యంత ప్రీతిపాత్రమైన, మహి మాన్వితమైన ఈ క్షేత్రంలో నా జలాలలో స్నానమాచరిం వారి పాపాలను క్షాళనం కావించి ముక్తిని ప్రసాదిస్తాను. జలాలతో శివునికి అభిషేకం చేసేవారికి, నా జలాన్ని విత్రంగా పూజించే వారికి సర్వసుఖాలు సమకూ ంతాయి. ప్రాణోత్క్రమణ సమయంలో నా జలాన్ని సేవి చేవారికి శివసాయుజ్యం లభిస్తుంది" అంటూ వరం సాదించింది గంగ.

"మహా ప్రసాదం మాతా!" అంటూ నమస్కరించాడు భగీరధుడు.

కాశీ నుండి సాగుతున్న గంగను మార్గంలో కలిసాయి యమున, సరస్వతులు. సూర్యుని పుత్రిక యమున, తన శాపంతో నదీ రూపం పొందిన సరస్వతీ- ఇద్దరినీ చూసి ఆదరంగా పలకరించింది గంగ.

"ఆహా! గంగ, యమున, సరస్వతి- ముగ్గురూ కలిసిన ఈ ప్రదేశం 'ప్రయాగ' అనే పేరుతో పుణ్యతీర్థంగా ప్రసిద్ధి చెందుతుంది. గంగాదేవి! నీ కరుణ అపారం. భూలోకవాసులకోసం ఎన్నెన్ని పుణ్యతీర్థాలు ప్రసాదిస్తూ సాగుతున్నావో గదా!" అంటూ కొనియాడారు దేవతలంతా ముక్తకంఠంతో గంగను.

"మాతా! అదిగో కపిల ముని ఆశ్రమం. మన గమ్యం చేరువైంది" అంటూ వడివడిగా సాగుతున్నాడు భగీరధుడు. ఆ వెనకే వస్తున్న గంగను చూసి పుత్తుంగ తరంగాలతో స్వాగతం పలికింది సాగరం.

గంగ హృదయం సంతోషంతో పొంగిపోయింది.

"తన గమ్యం చేరువైంది! భక్తుని కోరిక కూడా ఈడేరబోతున్నది" అనుకుంటూ వువ్వెత్తున ఎగిసిపడుతూ భస్మ రాశులపై నుండి ప్రవహించి ఆశ్రమాన్ని ముంచెత్తివేసింది. సగర పుత్రుల ఆత్మలు దివ్యరూపాలు ధరించి వెలికి వచ్చాయి.

"ధన్యోస్మి మాతా! ఇంత కాలానికి మాకు శాపవిముక్తి కలిగింది. నీ దయకు కృతజ్ఞులం. వత్సా భగీరథా! నీవు ఇక్ష్వాకు వంశ కీర్తిని ఇనుమడింపజేసావు. దివ్య నదిని మాకోసం భూమిమీదకు తెచ్చి ఈ మర్త్యలోకాన్ని ఉద్ధరించావు. నీకివే నా శుభాశీస్సులు" అంటూ ఆశీర్వదించి స్వర్గప్రాప్తిని పొందారు.

"భగీరథా! నీ ఆశయం సిద్ధించింది. ఇక తిరిగి వెళ్లి నీ రాజ్యాన్ని పాలించు. నేను ఈ సాగరంలో సంగమించి విశ్రాంతి తీసుకుంటాను" అన్నది గంగ.

"తమ ఆజ్ఞానువర్తిని మాతా! నీకివే నా పునః ప్రణామాలు!" అంటూ నమస్కరించి సెలవు తీసుకున్నాడు భగీరధుడు.


సాగర జలాలలో కలిసిపోతున్న గంగకు పరమేశ్వరుడు సాక్షాత్కరించాడు.

"గంగా! హిమాలయాలలో పుట్టిన నీ సుదీర్ఘ ప్రయాణం సమాప్తమైంది. ఈ కల్పాంతంవరకు భూమిపైన పుణ్య క్షేత్రాలను పావనం చేస్తూ మానవులచేత పూజింపబడతావు. సాగర జలాలలో నీవు సంగమిస్తున్న ఈ పవిత్ర ప్రదేశం 'గంగాసాగర'మనే పేరుతో ప్రసిద్ధమౌతుంది. అదుగో! కర్మసాక్షి సూర్య భగవానుడు మకర రాశిలో ప్రవేశిస్తున్నాడు. పరమ పవిత్రమైన ఉత్తరాయణ పుణ్యకాలంలో నీవు సాగర ప్రవేశం చేస్తున్న ఈరోజు 'మకర సంక్రాంతి'గా ప్రసిద్ధమౌతుంది. ప్రతి సంవత్సరం ఈ పుణ్యదినాన గంగాసాగర సంగమంలో స్నానమాచరించి పుణ్యకార్యాలు చేసేవారు సర్వసుఖ సౌభాగ్యాలతో జీవించి శివసాయుజ్యాన్ని పొందుతారు!" అంటూ వరం ప్రసాదించాడు.

"ధన్యురాలిని స్వామీ!" అంటూ సాగరంలో విలీనమైంది గంగ!

★

# పవిత్ర యాత్రాస్థలం హరిద్వార్



ప్రకృతి పవిత్ర వాతావరణం అ డి మనుషులలో అలౌకికమైన ఆధ్యాత్మిక భ వన లను ఉదయింపజేస్తుంది. ఆ ప్రాం మే ఉత్తరప్రదేశ్‌లోని హరిద్వార్!

శివాలిక పర్వతాలమీద వున్నటువంటి గంగోత్రి నుంచి పవిత్రమైన గంగ ప్రవహిస్తుంది. ఈ నదికి ఎడమ ఒడ్డునే హరిద్వార్ వుంది. ప్రాచీన కావ్యమైన మహాభారతంలో దీనికి 'మోక్షద్వారము', 'గంగా ద్వారము' అనే పేర్లున్నాయి. సాధువులు, తపస్సు చేసేవారు పవిత్రమైన ఈ ప్రాంతాన్నే కోరుకుంటారు.

ఈ హరిద్వార్ ఆవిర్భావానికి వెనుక ఒక కథ కూడా వుంది. భగీరధుడి పూర్వీకులు శాపవశాత్తు బూడిద అయ్యారు. అప్పుడు భగీరధుడు తన కఠోర తపస్సుతో గంగను స్వర్గం నుంచి భూమిపైకి తీసుకువచ్చి తన పూర్వీకులకు ముక్తిని ప్రసాదించాడు. అందువల్ల హరిద్వార్ ప్రాచీన కాలంలో కపిలద్వార్ అనే నామంతో ప్రసిద్ధమైంది.

7వ శతాబ్దంలో భారతదేశ పర్యటనకు వచ్చిన చైనా బౌద్ధ యాత్రికుడు హుయాన్ స్యాంగ్ హరిద్వార్ ప్రశస్త్యాన్ని తన గ్రంథంలో విశదీకరించాడు. ప్రాంతీయ, దేశీయ భేదాలు లేకుండా అందరూ చనిపోయిన తమవారి అస్థికలను ఇక్కడి పవిత్ర గంగానదిలో కలుపుతారు. ఇలా చేయడంవల్ల ఆత్మలు సంతృప్తిచెంది మోక్షం పొందుతాయని గాఢంగా విశ్వసిస్తారు.

హరిద్వార్‌లో చూడదగ్గ ప్రదేశాలు అనేకం ఉన్నాయి. వాటిలో 'హరి' అనే ప్రదేశం ముఖ్యమైనది. ఇక్కడ భక్తులు ఎల్లవేళలా పూజలు, అర్చనలు చేస్తుంటారు. నిత్యం వేలకొలది దీపాలను వెలిగించి వుంచుతారు. ఆ దీపాలు గంగాదేవికి హారతులు ఇస్తున్న అనుభూతిని కలిగిస్తాయి. ప్రభాతవేళ, సాయం సంధ్యలో ప్రకాశించే ఈ దీపాల ప్రతిబింబాలు గంగానది అలలపై పడినప్పుడు ఆ దృశ్యం వీక్షకులకు అలౌకికానందాన్ని కలిగిస్తుంది. శిల్పాలు, మందిరాలు, ధర్మశాలలు, ఆశ్రమాలు ఇక్కడ ఎన్నో ఉన్నాయి. దీనికి రెండు కిలోమీటర్ల దూరంలోనున్న బిల్వ అనే పర్వతంపై మానసదేవి మందిరం వుంది. తమ మనసులోని కోర్కెలు తీరాలని పర్యాటకులు ఈ దేవిని దర్శిస్తారు. ఈ పర్వతం పైనుండి చూస్తే హరిద్వార్ పూర్తిగా, స్పష్టంగా కన్పిస్తుంది.

గంగానది రెండవ ఒడ్డున నీల పర్వతం మీద చండీదేవి ఆలయం వుంది. ఇక్కడికి జీపులు, కార్లు, గుర్రాలద్వారా మాత్రమే వెళ్లడానికి వీలవుతుంది. హరిద్వార్‌కి 24 కిలోమీటర్ల దూరంలో హృషీకేశ్ వుంది. ఇక్కడ లక్ష్మణ్‌ఝూలా అనే పేరుగల వంతెనను ఇనుప తీగలతో నిర్మించారు.

హరిద్వార్‌లో ప్రతి పన్నెండు సంవత్సరాలకు పూర్ణకుంభాభిషేకం, ప్రతి ఆరు సంవత్సరాలకు అర్ధ కుంభాభిషేక మేళా చేస్తారు. అప్పుడు దేశ, విదేశాల నుంచి వచ్చే లక్షలాది భక్తులు గంగానదిలో స్నానం చేయటానికి వస్తుంటారు. ఇన్ని వింతలూ, విశేషాలూ వున్న హరిద్వార్‌ను ప్రాకృతిక సౌందర్య పుణ్యస్థలంగా పేర్కొనటంలో అతిశయోక్తిలేదు.

-హాదా శివరామకృష్ణ